నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం
3 జూన్ 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల

# కూటమిదే తిరుగులేని విజయం

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఎన్నికల ఫలితాల్లో కూటమి తిరుగులేని విజయం సాధిస్తుందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. విజయం కోసం మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు మంచి సమన్వయంతో పనిచేశారని అన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరితో పాటు మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు బాగా కష్టపడ్డారన్నారు. కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులతో చంద్రబాబు నాయుడు ఆదివారం జూమ్ కాల్ నిర్వహించారు. కౌంటింగ్ ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై నేతలకు పలు సూచనలు చేశారు. "ఎగ్జిట్ పోల్స్ అన్నీ కూటమి విజయం వైపే మొగ్గు చూపించాయి. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. అభ్యర్థి ఎవరైనా ఓట్లు బదిలీ కావాలన్న ఉద్దేశ్యంతో మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కష్టపడి పని చేశారు. ఓటమి భయంతో కౌంటింగ్ పై వైసీపీ అర్థం లేని ఆరోపణలు చేస్తోంది. తమ



ఓటమికి కారణాలు వెతుక్కునే పనిని ఇప్పటికే అధికార పార్టీ మొదలు పెట్టింది. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్ పై ఈసీ ఇచ్చిన ఆదేశాలపైనా కోర్టుకు వెళ్లి హంగామా చేయాలని చూశారు. కౌంటింగ్ రోజు కూడా అనేక అక్రమాలు, దాడులకు తెగబడే అవకాశం ఉంది. కూటమి ఏజెంట్లు, అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలి. కౌంటింగ్ ఏజెంట్లు, చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రానికి సమయానికి చేరుకోవాలి. అధికారులు నిబంధనలు పాటించేలా కౌంటింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు పని చేయాలి. ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ ల నుండి తీసుకొచ్చే సమయంలో అప్రమత్తంగా వ్యహరించాలి. పూర్తి స్థాయి ఫలితాలు వచ్చే వరకూ ఎవరూ అశ్రద్ధ వహించొద్దు. కౌంటింగ్ పూర్తయ్యే వరకు ప్రతి ఏజెంట్ కౌంటింగ్ కేంద్రంలోనే ఉండాలి. ఆర్వో వద్ద డిక్లరేషన్ ఫాం తీసుకున్న తర్వాతే అభ్యర్థులు కౌంటింగ్ గది నుండి బటయకు రావాలి." అని సూచించారు. బీజేపీ జనరల్ సెక్రటరీ అరుణ్ సింగ్ మాట్లాడుతూ ఏపీలో ఎన్డీయేకు 21 వరకు ఎంపీ సీట్లు వచ్చే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్స్ లో వెల్లడైందని, రాష్ట్రంలోనూ 53 శాతం ఓట్లతో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందన్నారు. లెక్కింపులో అనుమానాలు ఉంటే రీకౌంటింగ్ అడిగాలని సూచించారు. ఓటమి భయంతో ఎన్నికల సమయంలో అల్లర్లకు పాల్పడిన వైసీపీ...కౌంటింగ్ సమయంలో కూడా ఘర్షణకు దిగే అవకాశం ఉందని, ప్రతి అభ్యర్థి లీగల్ టీంను అందుబాటులో ఉంచుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి, జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సూచించారు.

**ఎన్నికల్లో సమన్వయంతో పని చేసిన మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు**

**కౌంటింగ్ రోజున అల్లర్లకు పాల్పడేందుకు వైసీపీ ప్రణాళికలు**

**పోస్టల్ బ్యాలెట్ ఓట్లలోనూ కొర్రీలు వేయాలని విశ్వప్రయత్నాలు**

**డిక్లరేషన్ ఫాం తీసుకున్న తర్వాతే అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు రావాలి**

**కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులతో కాన్ఫరెన్స్‌లో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు**

**కౌంటింగ్ ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై నేతలకు సూచన**

**కాన్ఫరెన్స్‌లో నేతలకు సూచనలిచ్చిన బీజేపీ నేతలు పురందరేశ్వరి, అరుణ్ సింగ్, జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల**



## కౌంటింగ్ సజావుగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్‌ను కలసిన తెదేపా నేతలు దామచర్ల, లలిత్‌సాగర్, బిఎన్



ఒంగోలు, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలకు ఒక్కరోజు గడువు మాత్రమే ఉందని, వైకాపా నేతలు గందరగోళం, అడ్డంకులు సృష్టించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని, అందుకు తగినట్టుగా బందోబస్తు చేపట్టాలని తెదేపా అభ్యర్థులు దామచర్ల, బిఎన్, గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్‌సాగర్‌లు ఆదివారం కలెక్టర్‌ను కోరారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ పకడ్బందీగా చేపట్టాలని కోరినట్టు పేర్కొన్నారు. ఎక్కడా కూడా ఏజెంట్లు, ఇండిపెండెంట్‌లను కూడా అనుమతించేలా కోరామన్నారు. ఏజెంట్లుగా ఎవరినైనా నియమించుకోవచ్చని తెలిపారు. కౌంటింగ్ రోజున కావాలనే ఇబ్బందులు సృష్టించేలా వైకాపా నేతలు ముందు రోజు నుంచే విశ్వప్రయత్నాలు చేసే అవకాశం ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ఎక్కడా ఎటువంటి అవకతవకలు, అడ్డంకులు సృష్టించేందుకు వీలులేకుండా చర్యలు చేపట్టామని తెలియజేశారు. కలెక్టర్‌ను కలసిన వారిలో దామచర్ల జనార్ధన్, బిఎన్ విజయకుమార్, డాక్టర్ లలిత్‌సాగర్, పిడిసిసి మాజీ ఛైర్మన్ ఈదర మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

బాపట్ల మేజర్ న్యూస్: ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్ తెలిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖాజాన్ సింగ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ కలిసి ఆదివారం పరిశీలించారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల నిఘా, కేంద్ర బలగాల బందోబస్తు పరిశీలించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల ప్రక్రియ ముగిసే వరకు నిఘా నిరంతరం కొనసాగాలన్నారు. అధికారులు, సిబ్బందికి ఒక మార్గం, అభ్యర్థులు వారి ఏజెంట్లు వెళ్లడానికి వీలుగా మరొక మార్గాన్ని ఏర్పాటు చేయడంపై జిల్లా ఎన్నికల

మిగతా 3లో

## ప్రకాశం జిల్లా అభివృద్ధిపై సుదీర్ఘ చర్చలు

### కందుల నివాసానికి హాజరైన ఉమ్మడి ప్రకాశం తెదేపా నేతలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం పట్టణంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా తెలుగుదేశం నేతలు సమావేశమయ్యారు. మార్కాపురం నియోజకవర్గం శాసన సభ్యులుగా విజయం సాధించబోతున్న కందుల నారాయణరెడ్డి ఆహ్వానం మేరకు జవహర్‌నగర్‌లోని స్వగృహానికి విచ్చేసి ఉమ్మడి ప్రకాశం జిల్లా రాజకీయాలపై, జిల్లా అభివృద్ధిపై భవిష్యత్తు ప్రణాళికల గురించి చర్చించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులుగా విజయం సాధించబోతున్న దామచర్ల జనార్దన్, అద్దంకి శాసనసభ్యులుగా మరొకసారి విజయం సాధించబోతున్న శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్, కనిగిరి శాసనసభ్యులుగా విజయం సాధించబోతున్న ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులుగా విజయం సాధించబోతున్న ముత్తుమల అశోక్‌రెడ్డి, ఎర్రగొండపాలెం శాసనసభ్యులుగా విజయం సాధించబోతున్న గూడూరి ఎరిక్షన్‌బాబు, దర్శి శాసనసభ్యులు గా విజయం సాధించబోతున్న శ్రీలక్ష్మి లలిత్ సాగర్, ఒంగోలు తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దిరెడ్డి, మార్కాపురం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. తదనంతరం తర్లుపాడు మండలం తుమ్మలచెరువులో హజరత్ ఖాసీం బాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని ప్రకాశం ఉమ్మడి జిల్లాలో తెలుగుదేశం అభ్యర్థులు ప్రతి ఒక్కరూ గెలవాలని ప్రార్థించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# అనుమానిత వాహనాలు సీజ్ చేసిన జిల్లా పోలీస్





బాపట్ల, మేజర్‌న్యూస్: శనివారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధి కారులు, సిబ్బంది వారి పోలీస్ స్టేషన్ ల పరిధిలలో నాకాబంధీ నిర్వహించారు. నాకాబంధీలో భాగంగా వాహన తని ఖీలు చేపట్టినారు. సరియైన ధ్రువపత్రాలు లేని 192 అనుమానిత వాహనాలను పోలీస్ అధికారులు సీజ్ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు తేది సమీపిస్తున్న నేప థ్యంలో జిల్లాలో ఏటువంటి అవాం ఛనీయ ఘట నలు చోటుచేసుకోకుండా తీసుకుంటున్న ముం దస్తు భద్రత చర్యలలో భాగంగా జిల్లాలోని పోలీస్ అధికా రులు, సిబ్బంది జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో నాకాబ ంధీ చేపట్టి వాహనాలను తనిఖీ చేసినారు. జిల్లాలోకి ఎటువంటి అసాంఘిక శక్తులు, అక్రమ మద్యం, మారణాయుధాలు రవాణా కాకుండా నిలువరిం చడానికి, నేరాలలో ఉపయోగించిన, అనుమానిత వాహనాలను గుర్తించి సీజ్ చేయడానికి వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. వాహన తని ఖీలలో బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో 17, చీరాల సబ్ డివిజన్ పరిధిలో 88, రేపల్లె సబ్ డివిజన్ పరి ధిలో 87 మొత్తం 192 సరైన ధ్రువపత్రాలు లేని అనుమానిత వాహనాలను సీజ్ చెయ్యడం జరిగిం దన్నారు. జిల్లాలో ఎన్నికల కౌంటింగ్ సమయంలో, అనంతరం ఏటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణం కల్పించేం దుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

## అంధ్ర దిగ్గజం దుగ్గిరాల



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: చీరాల -పేరాల ఉద్యమం ద్వారా ఈ ప్రాంతానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన దుగ్గిరాల గోపాల కృష్ణయ్య చిరస్మరణీయులు. 11 నెలల పాటు చీరాల పేరాల ప్రజలను ఏకతాటిపై నడిపించా రాయన.అఖిలభారత కాంగ్రెస్ కమిటీ కార్య దర్శిగా పనిచేసిన తొలి ఆంధ్రుడు దుగ్గిరాల జాతీయ స్థాయిలో ఆంధ్రుల సత్తా చాటారు. ఆంధ్ర రత్నంగా ఖ్యాతికి ఎక్కారు. ఆయన త్యాగం నిరుపమానమైనది. దుగ్గిరాల గోపాల కృష్ణయ్య బాపట్ల బోర్డు స్కూల్లో విద్యాభ్యాసం చేయడం, బాపట్ల తాలూకా ఆఫీసులో ఉద్యోగం చేయడం మనందరికీ గర్వకారణం.దుగ్గిరాల గోపాల కృష్ణయ్య 135వ జయంతి సందర్భంగా ఆదివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఆంధ్రరత్న మార్గ్ లో తహసిల్దార్ కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో పోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, అర్ ఐ ఎం.యల్లమంద, న్యాయవాది జమ్మద్ బాషా, కరి శ్రీనివాసరావు, కుర్ర ధనీంద్ర, పోస్ట్ మాన్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో స్పీడ్ వాక్ పోటీలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవ పాడు శాఖ గ్రంథాలయంలో గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులతో నీతి కథలు జాతీయ నాయకుల జీవిత చరిత్రలు చదివించిన అనం తరం పిల్లల మానసిక ఆనందం కోసం స్పీడ్ వాక్ పోటీ లు ఆదివారం నిర్వహించారు. రోజు జరుగుతున్న వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఈనెల 7వ తేదీన స్వర్గీయ చింతం కోటారెడ్డి జ్ఞాపకార్థం వారి మన వడు చింతం నిశాంత్ రెడ్డి బహుమతులు అందజేస్తారని గ్రంథ పాల కుడు తెలిపారు. పెద్ద మనసుతో విద్యా ర్థులకు బహుమతులు అందజేస్తున్న నిశాంత్ రెడ్డికి గ్రం థపాలకుడు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం



అమృతలూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: ఆపదలో ఉన్న కార్యకర్త కుటుంబాన్ని ఆదుకునే విషయంలో తెలుగు దేశం పార్టీ ముందుంటుందని అమృతలూరు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు గొట్టిపాటి భాను గంగాధర్ పేర్కొ న్నారు.ఆదివారం వేమూరు మండలం జంపని గ్రామా నికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కోలాటపు అనిరుద్ కుమారుడు హర్షిక్ వేడి నీటిలో పడి ఒళ్ళు కాలిపోగా గత కొంతకాలంగా విజయవాడలోని రెయిన్బో హాస్పిటల్ లో వైద్య చికిత్స పొందుతున్నారు. ఆదివారం బాలుడిని సందర్శించి గొట్టిపాటి భాను గంగా ధర్ బాలుడి వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష రూపా యలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన తోపాటు టిడిపి నాయకులు స్వర్ణ నాగభూషణం, ధూళిపాళ్ల అంజనే యచౌదరి బోరుగడ్డ ఆనంద్ బాబు,కన్నెగంటి సురేష్ తదితరులున్నారు.

## ఫోటోగ్రాఫర్స్ కు నూతన టెక్నాలజీ పై శిక్షణ





బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం ముత్తా యపాలెం లో గల లోటస్ పాండ్ లో ప్రముఖ ఫోటోగ్రా ఫర్ డా. పి .వి .యస్ నాగరాజు ఆధ్వర్యం లో ఫోటోగ్రఫీ కి సంబందించిన ఏ ఐ ఫోటో ఎడిటింగ్ వర్క్ షాప్ నిర్వహిం చారు. ఈ వర్క్ షాప్ కి ప్యాకల్టిగా కౌషిల్ సోని (ఛత్తీస్ గఢ్),ఈగ రవీంద్ర (హైదరాబాద్ )నుండి రావటం జరిగింది ఈ వర్క్ షాప్ లో ఫోటోగ్రఫీ కి సంబందించిన నూతనంగా వచ్చే సాఫ్ట్‌వేర్లు ఎలా ఉపయోగించు కోవాలి ఫోటో అల్బుం డిజైన్ ఎలా చేసుకోవాలో చెపుతూ ఫోటోషాప్ ప్రాక్టిస్ చేయి ంచారు.ఈ ఎడిటింగ్ వర్క్ షాప్ అనంతరం పాల్గొన్న ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ కి సర్టిఫికేట్ ప్రధానం చేశారు. ఈ కార్య క్రమములో తెలుగురాష్ట్రాల ఫోటోగ్రాఫర్స్ తో పాటు ఇతర రాష్ట్రాలనుండి ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు

## మరోమారు జగనన్న సంక్షేమ పాలనే: శ్రీనివాసరావు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: జగనన్న సంక్షేమ పాలనకు ఐదు సంవత్సరాలు పూర్త యిందని మరో ఐదేళ్లపాటు వైయస్ జగన్మో హన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని సర్వేలు స్పష్టం చేస్తున్నాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కబడ్డీ అసోసి యేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు శ్రీని వాసరావు పేర్కొన్నారు. ఆదివారం వేమూరు లో విలేకరు లతో మాట్లాడుతూ జగనన్న చేపట్టిన సంక్షేమ పాలన ఐదేళ్లు పూర్తయిందని,జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డికి అనుకూలంగా తీర్పు ఇచ్చారని దీని ద్వారా రాబోయే ఐదేళ్లలో కూడా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగుతారని శ్రీనివాసరావు దీమా వ్యక్తం చేశారు. నవరత్నాలతో,మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ లను పూర్తిగా అమలు జరిపిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి మాత్రమేనని అన్నారు.జగన్మోహన్ రెడ్డి పాలనలో వృద్ధులకు,వికలాంగులకు, వితంతువులకు పెన్షన్,విద్యా దీవన,రైతన్నలకు, కార్మికులకు, కర్షకులకు రిక్షా కార్మికులకు,ఆటో డ్రైవర్లకు, దర్జీలకు మరియు డ్వాక్రా మహిళ పొదుపు సంఘాల ఆడపడుచులకు ఇచ్చిన హామీ ప్రకారం వారి ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందని గుర్తు చేశారు,జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వైసీపీ కనుకూలంగా వస్తాయని,తిరిగి 9వ తేదీన జగనన్న సీఎం గా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా వేమూరు నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు అత్యధిక మెజార్టీతో గెలుపొందు తున్నారన్నారు. ప్రతిష్టా త్మకమైన వేమూరు నియోజకవర్గం నుంచి వరికూటి అశోక్ బాబు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కూడా పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కుచ్చెళ్ళపాడు లో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: మండలంలోని కుచ్చెళ్ళ పాడు గ్రామం లో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట 17వ వార్షికోత్సవం జై భీమ్ యూత్ ఆధ్వర్య ంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా అంబేద్కర్ విగ్రహానికి పూలమా లవేసి ఘనంగా నివాళులు అర్పించా రు.కార్యక్రమానికి ఆంధ్ర యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ బోరుగడ్డ సుబ్బ య్య ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహా విష్కరణ వార్షికోత్సవం జరుపుకోవడం ఆనంద దాయకమని సరిగ్గా ఇదే రోజు 100 సంవత్సరాల క్రితం కొలంబియా యూనివర్సిటీ నుండి మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీ ని అంబేద్కర్ పొందారన్నారు. అంబేద్కర్ ను ప్రతి కుటుంబంలో ఆదర్శ ంగా తీసుకుని పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. యువత సామాజిక దృక్పథం కలిగి గ్రామాలను బాగు చేసుకునే విధంగా కృషి చేయాల న్నారు.ఉపాధి హామీ పని ద్వారా కూలీలకు రోజుకు రూ 1000 లు సరిపడా వేతనం అందించే దిశగా ప్రభుత్వాలు పనిచేయాలని సుబ్బయ్య సూచించారు.ఈ సందర్భంగా అం బేద్కర్ విగ్రహ నిర్మాణం కోసం కృషిచేసిన వాసిమల్లి వెంకట రత్నం,పెరికల సువర్ణ సుందరరా వు,మేరుగ రత్న రాజులకు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో జై భీమ్ యూత్ ప్రధాన కార్యదర్శి సునీల్,శాంతి నిరీక్షణ రాజు, వేణు,వర్ధన బాబు,రవిచంద్ర,సతీష్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పాలెంలో దొంగలు పడ్డారు

- బంగారం చోరీ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపాలెం గ్రామంలో మే నెల 1వ తేదిన రాత్రి కోట సుబ్బారెడ్డి తండ్రి వెంకటరా మిరెడ్డి అను అతని ఇంట్లో గుర్తు తెలియని దొంగలు బీరువా తాళం పగలగొట్టి బీరువాలోని బంగారు వస్తువులను సుమారు 7 సవర్లు బంగారు వస్తువులను గుర్తుతెలియని దొంగలు దొంగతనం చేశారని బాధితుడు స్థానిక ఎస్సై వైవి రమణయ్యకు ఫిర్యాదు చేశారు. ఫిర్యా దు మేరకు తాళ్లూరు ఎస్ఐ వైవి రమణ య్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఒంగోలు నుండి ఫింగర్ ప్రింట్ అండ్ క్లూస్ టీం వచ్చి క్లూస్‌ను సేకరించారు. ఎస్సై వైవీ రమణయ్య మాట్లాడుతూ త్వరలోనే దొంగలు పట్టుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని తెలిపారు.

## జిల్లా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం



టంగుటూరు, మేజర్‌న్యూస్: శాఖా గ్రంథాలయం టంగుటూరులో ఆదివా రం వేసవి విజ్ఞాన శిబిరంలో ఆదివారం చదవటం నాకిష్టం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు 12 మంది పాల్గొని వారికినచ్చిన పుస్తకాలు చక్కగా చదివి అందరికీ అర్థమయ్యేలా మాట్లాడారు. చదవటం నాకిష్టం కార్యక్రమం చక్కగా జరిగినది. గ్రామస్థులు తమ పిల్లలను గ్రంథాల యానికి పంపాలని గ్రంథాలయ నిర్వాహ కుడు గుమ్మడి వర్ధన రాజు కోరారు.

# నీ కష్టానికి తగిన ప్రతిఫలం

## ఎన్నికల పరిశీలకులుగా కోటపాటి పనితీరు శభాష్

## పూతలపట్టులో టిడిపి జెండా ఎగరడం ఖాయం

## కోటపాటి జనార్ధన్ భుజం తట్టిన చంద్రబాబునాయుడు



పామూరు, మేజర్ న్యూస్: రాక్షస పాలనను తరిమి కొట్టేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు నువ్వు పడిన కష్టం శభాష్ అని నీ కష్టానికి ప్రతిఫలం తప్పనిసరిగా ఉంటుందని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావుకు తెలిపారు. ఆదివారం తాడేపల్లిలోని అమరావతిలో చంద్ర బాబును కలిసి పుష్పగుచ్ఛం అంద జేసి శాలువాలతో కోటపాటి జనా ర్దన్‌రావు చంద్రబాబును ఘనంగా సత్కరించారు. పూతలపట్టు టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కలికిరి మురళీమోహన్ గెలుపు తథ్యం అన్నారు. ఆయన గెలుపు కొరకు కోటపాటి జనార్దన్ రావు చాలా కష్టపడ్డారని నీ కష్టానికి తోడు ప్రతిఫలం రాబోయే రోజుల్లో కచ్చితంగా ఉంటుందన్నారు. కోటపాటి జనార్దన్ రావు తీరును ప్రశంసిస్తూ భుజాన తట్టడంతో జనార్దన్ ముఖంలో చిరునవ్వు చోటుచేసుకుంది. పూతలపట్టు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులుగా నియమించడంతో నియోజకవర్గ పరిధిలోని నివేది కలను చంద్రబాబుకు వివరించారు. కందుకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో చివరిదాకా సీటు వస్తుందని నమ్మకంతో ఉన్న కోటపాటి జనార్దన్ రావుకు చివరి దశలో సీటు దక్కలేదు. నిరాశ పడకు నేనున్నా అండగా అంటూ చంద్రబాబు అప్పుడు తెలియపరచి టిడిపి రాష్ట్ర కార్యదర్శి పదవి అందజేశారు. అంతేకాకుండా పూతలపట్టు నియోజకవర్గం మూడు సార్లు పూతలపట్టు నియో జకవర్గం ఎస్సీ రిజర్వేషన్ కావడంతో మూడుసార్లు వరుసగా ఓడిపోవడం జరిగిందని ఈ నేపథంలో కోటపాటి జనార్దన్ రావుకు ఎన్నికల పరిశీల కులుగా చంద్రబాబు బాధ్యతలు అప్పగించారు. చంద్రబాబు అప్పగించిన బాధ్యతలను కోటపాటి జనార్దన్ రావు ఎన్నికలను తన భుజ స్కందాలపై వేసుకొని తనదైన రీతిలో ఓటర్లను కలుస్తూ ఐదేళ్ల రాక్షస పాలలో ప్రజలు పడ్డ కష్టాలను వివరిస్తూ ఎన్నికల శంఖారావం నిర్వహించారు. దీంతో గెలుపు ఖాయం అని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కోటపాటి జనార్దన్ రావుకు వివరించారు. పూతలపట్టు నియోజకవర్గం పరిస్థితి పోలింగ్ పరిస్థితిని నారా చంద్రబాబు నాయుడుకు కోటపాటి జనార్ధన్ రావు వివరించారు.



# ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

**మొదటి పేజీ తరువాయి** అధికారిని పరిశీలకులు అభినందించారు. లెక్కింపు కేంద్రాలకు వెళ్లే మార్గాల వద్ద దిక్సూచి బోర్డులను స్పష్టంగా ఏర్పాటు చేయడం, అదనంగా మరికొన్ని ఫ్లెక్సీలు ఏర్పాటుచేయాలని అధికారులకు ఆయన సూచించారు. కేంద్రాలలో వీడియోగ్రఫీ తప్పని సరిగా ఉండాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా ఆర్వోలు చర్యలు తీసుకోవాలన్నారు.ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించిన వారిలో చీరాల నియోజకవర్గం పరిశీలకులు సిఏ అమీర్, అద్దంకి నియోజకవర్గం పరిశీలకులు అభిషేక్ దూబే, వేమూరు నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ కవిత యోగప్పనవ్, జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, అన్ని నియోజక వర్గాల ఆర్వోలు, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు ఉన్నారు.

# ఓట్ల లెక్కింపును విజయవంతంగా నిర్వహించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేర్ కుమార్ మీనా ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికలు-2024 నేపథ్యంలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేం దుకు, కచ్చితమైన ఫలితాలను త్వరితగతిన ప్రకటించేందుకు జిల్లాల వారీగా చేస్తున్న ముం దస్తు ఏర్పాట్లు, తదితర అంశాలపై ఆదివారం ఉదయం వెలగపూడి ఏపీ సచివాలయం కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, అన్నీ జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్, ఈటిపిబిఎస్, పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపు, ఓట్ల లెక్కింపునకు అవసరమైన శిక్షణ కార్యక్రమాల నిర్వహణ, రౌండ్ల వారిగా ఫలితాల ట్యాబులేషన్, ఎన్కోర్‌లో ఫీడ్ చేయడం, అందుకు అవసరమైన ఐటీ సిస్టంల ఏర్పాటు, మూడు అంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు తదితర అంశాలపై జిల్లాల వారీగా జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన





ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఒంగోలు కలెక్టరేట్‌లోని విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ ఎస్.దినేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన ఓట్ల లెక్కింపునకు 100 శాతం పూర్తిగా సన్నద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ కౌంటింగ్ కేంద్రాల వద్ద అత్యంత పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టామన్నారు. సజావుగా కౌంటింగ్ ప్రక్రియను చేపట్టేందుకు అన్ని విధాల సంసిద్ధంగా ఉన్నామని, అన్ని రకాల ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేశామన్నారు. కౌంటింగ్ ప్రశాంతంగా సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని కలెక్టర్ దినేష్ కుమార్, సీ.ఈ.ఓకు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన జిల్లా పోలీసులు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జూన్ 2న ఆదివారం జిల్లాలోని బల్లికురవ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొప్పరపాలెం, బల్లికురవ గ్రామాలలో చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామాపురం, దేవినూతల, వాడరేవు, గవినివారిపాలెం గ్రామాలలో, సంతమాగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సంతమాగులూరు, ఎల్లలచెరువు, ఏల్చురు, కుందూరు, వేమవరం గ్రామాలలో బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని డి.ఎమ్ పల్లి, దరివాడ కొత్తపాలెం, మున్నంవారిపాలెం ప్రాంతాలలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, ఏపిఎస్ పి బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో జిల్లాలోని సమస్యాత్మక గ్రామాలు, ప్రాంతాలలో పోలీస్



అధికారులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రజలతో సమావేశమై ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా జూన్ 3 రాత్రి నుండి జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. నలుగురు కన్నా ఎక్కువ మంది గుమికూడరాదన్నారు.దుకాణాలు, ఇతర వ్యాపార సముదాయాలు మూసివేయాలని తెలిపారు. ఓట్ల లెక్కింపు రోజు అనుమతి లేని వ్యక్తులు ఎవరూ కూడా ఓట్ల లెక్కింపు కేంద్రం వద్దకు, పరిసర ప్రాంతాలకు వెళ్ళవద్దని సూచించారు. ఎన్నికల కౌంటింగ్ ముగిసిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, సభలు, సమావేశాలు నిర్వహించడానికి అనుమతి లేదని, ఇతరులను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయరాదని, ఘర్షణలకు పాల్పడరాదని, బాణాసంచా కాల్చరాదని తెలిపారు. ఎవరైనా పోలీస్ శాఖ ఆదేశాలను మీరి వ్యవహరిస్తే వారి పట్ల తీసుకునే చర్యలు చాలా కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలోని ప్రజలు, కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలని, ఎవరి ఇంటిలో వారు ఉండి సామాజిక మాధ్యమాల ద్వారా ఎన్నికల కౌంటింగ్ వీక్షించాలని సూచించారు.

## గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు: సిఐ దాసరి



కనిగిరి, మేజర్‌న్యూస్: జూన్ 4న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో గ్రామాలలో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కనిగిరి సీఐ దాసరి వెంకటేశ్వరరావు హెచ్చరించారు. కనిగిరి పట్టణం, చాకిరాల, పేరంగుడిపల్లి గ్రామాల్లో పోలీసు సిబ్బందితో రూట్ మార్చ్ నిర్వహించి కౌంటింగ్ రోజున పాటించాల్సిన విషయాలపై ప్రజలకు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈ నెల 5 వరకు 144 సెక్షన్, 30 యాక్ట్ అమలులో ఉంటుందని చెప్పారు. ఉత్సవ ర్యాలీలు చేయాలంటే పోలీసు అనుమతి కావాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో ఘర్షణలకు తావు లేకుండా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై టి.త్యాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 100 మందికి ఉచిత, బీపీ షుగర్ వైద్యశిబిరం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితిలో పేరలి నరసయ్య చారిటబుల్ ఆధ్వర్యంలో మంతెన సత్యనారాయణరాజు వారి సహకారంతో బీపీ షుగర్ వైద్య శిబిరం ఆదివారం జరిగింది. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు చల్లా రామ్మోహన్ రావు పాల్గొని 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. నెలకు సరిపడా మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు ఏ. వెంకటేశ్వర్లు,తునుగుంట్ల వెంకట సుబ్బారావు, లలిత బాబు ,నందిపాటి నాగమేల్లేశ్వరావు, కె.వి రెడ్డి ,తుమ్మల శ్రీనివాసరావు ,జిడుగు బాలకొటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన కార్మికునికి సాయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పంచాయితీ కొత్త ఇస్లాంపేటలో షేక్ హసన్ ఇటీవల మృతి చెందాడు. తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 4 వేలు నగదును మృతుని కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. యూనియన్ నాయకులు కరిముల్లా మాట్లాడుతూ తాపీ పనిచేసే ప్రతివారు యూనియన్ లో చేరాలని అలాంటి వారికి ఆర్థికంగా సహాయం చేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి షేక్ కరీముల్లా, షేక్ ఖాసిం, షేక్ ముస్తఫా, పటాన్ యునెస్ ఖాన్ పాల్గొన్నారు.

# మండల వైసిపి కన్వీనర్‌ను పరామర్శించిన మంత్రి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ ప్రమాదంలో గాయపడ్డారు. దీంతో ప్రస్తుతం కన్వీనర్ చెయ్యికి బాగా గాయపడటంతో బెడ్ రెస్ట్ తీసుకోమని వైద్యులు చెప్పటంతో ప్రస్తుతం ఇంటి వద్దనే ఉన్నాను. అయితే విషయం తెలుసుకున్న రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు ఆదివారం జరుగుమల్లి మండలం వావిలేటిపాడు గ్రామంకు వెళ్లి ఇంటివద్ద బెడ్ రెస్ట్ తీసుకుంటున్న మండల వైసీపీ కన్వీనర్ బత్తిన



మదన్ మనోహర్‌ను పరామర్శించారు అయితే ఈ ప్రమాదం ఎలా జరిగింది? ఎప్పుడు జరిగింది ఆరోగ్యం ఎలా ఉంది వివరాలు ఆ గ్రామ ఎంపీటీసీ కన్వీనర్ సతీమణి బత్తిన నాగలక్ష్మి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆరోగ్యం కుదరు పడే అంతవరకు వైద్యులు రెస్టు తీసుకోమని చెప్పినట్టు కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ మంత్రి ఆదిములకు సురేష్ బాబుకు చెప్పారు. ప్రస్తుతం ఆరోగ్యం బాగానే ఉందని కన్వీనర్ చెప్పారు. మంత్రి వెంట వైసిపి నాయకులు జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు కే.ప్రశాంత్ రెడ్డి, కే.శేషారెడ్డి, మండల జేఏసీ కన్వీనర్ టి.రామచంద్రయ్య, జరుగుమల్లి సర్పంచ్ కే.పున్నారావు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా ఆంజనేయుని రథోత్సవం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: మండలంలోని జంపని గ్రామంలో ఆదివారం ఆంజనేయ స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న వార్షిక హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఏకాదశి దీక్షతో నిర్వహిస్తున్న ఉత్సవాలు చివరి రోజు రథోత్సవాన్ని నిర్వహించారు. పెరుమాళ్ళ వెంకటసుబ్బయ్య, పెరుమాళ్ళ రామయ్య,డాక్టర్ అబ్దుల్ కలాం ఆజాద్ దంపతులు రథోత్సవ కర్తలుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు.కొలిపాకుల మస్తాన్ రావు,కలవ వెంకట రాధా మధుసూదనరావు ల పర్యవేక్షణలో జరిగిన ఉత్సవ కైంకర్యంలో తిరుమల-తిరుపతి దేవస్థానముల దాస సాహిత్య ప్రాజెక్టు భజన మండలి సభ్యులు శ్రీ ఆంజనేయ భక్త సమాజం,ఆంజనేయ యువజన భక్త సమాజాల వారు కోలాట భజనలు చేసి స్వామి వారి భజన కీర్తనలు ఆలపించారు. మేళతాళాలు బాణాసంచా నడుమ భక్తులు హనుమనామ సంకీర్తన జరిపారు.గ్రామం హనుమనామంతో మార్మోగింది గ్రామస్తులు వీధి వీధినా సువర్చల సహిత ఆంజనేయ స్వామి వారికి హారతులు ఇచ్చి పానకం,వడపప్పు నివేదింపజేసి భక్తులకు వినియోగించారు.

## దర్శి ప్రజల శ్రేయస్సే గొట్టిపాటి లక్ష్మి లక్ష్యం



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ప్రజల శ్రేయస్సు టిడిపి లక్ష్యం అని, నియోజకవర్గంలోని ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అంద చేస్తామని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి కూటమి ఉమ్మడి అభ్యర్థిగా ఆదరించి, అభిమానించిన ప్రతి ఒక్కరి కృతజ్ఞతలను గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ గత నెలలో జరిగిన ఎన్నికలలో చిన్న చిన్న ఘటనలో జరిగిన సంఘటనలో మినహా మీరంతా ప్రజాస్వామ్యం బద్దంగా నాకు ఓట్లు వేసి నాకు అండగా నిలబడ్డారు. 4వతేదిన జరిగే కౌంటింగ్ రోజు కూడా వివాదాలు, ఘర్షణలకు దూరంగా ఉండి అధికారులకు సహకరించాలని, అధికారులు కూడా కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలి కోరారు. దర్శిలో ప్రజాస్వామ్య జీవనానికి ప్రతి ఒక్కరు సహకారిద్దామని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సందేశంను కార్యకర్తలకు అందచేశారు.

## దుంప సుబ్బారెడ్డిని పరామర్శించిన మంత్రి ఆదిమూలపు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల వైస్ ప్రెసిడెంట్ జరుగుమల్లి గ్రామ ఉప సర్పంచ్ దుంప అనిల్ కుమార్ రెడ్డి అతని తండ్రి దుంప సుబ్బారెడ్డి ఆరోగ్యం బాగాలేకపోవడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు ఆదివారం జరుగుమల్లిలో సుబ్బారెడ్డిని పరామర్శించారు. ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చూపించారా వైద్యులు ఏం చెప్పారు అంటూ దుంప అనిల్ కుమార్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట గ్రామ వైసిపి నాయకులు కే.ప్రశాంత్ రెడ్డి, సర్పంచ్ కె.పున్నారావు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు పాల్గొన్న కోన రఘుపతి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చీలు రోడ్డు సెంటర్ కర్లపాలెం వెళ్ళు దారిలో పాండురంగ స్వామి గుడిలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న కోన రఘుపతి.శ్రీ పాండు రంగస్వామి దేవాలయంలోని వీరాంజనేయస్వామి వారికి మన్యసూక్తసహిత హనుమన్మహామంత్రహెూమము, పూర్ణాహుతి, అన్నకూట మహానీరాజనం అత్యంత వైభవంగా జరిగాయి పూజల్లో కోన రఘుపతి పాల్గొన్నారు. అనంతరం సామూహిక అన్నసంతర్పణ విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో జరిగింది.3000 వేలమంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. శ్రీ లలితా త్రిపురసుందరీ పీఠం నిర్వాహకులు నెమలికంటి హనుమంతరావు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు మేడూరి వెంకట అప్పలా చార్యులు, రొంపిచర్ల కేశవా చార్యులు నిర్వహించారు.కొల్లిపర వెంకట శివ వరప్రసాద్, పంగులూరి కౌండిన్య, గూడూరు.సాయివెంకట్, వక్కలగడ్డ బాలాజీ, ఆలయ ధర్మకర్త బదరీ నారాయణ నీరజాదేవి, భక్తులు పాల్గొన్నారు.





## విద్యాలయానికి రూ.5లక్షలు విరాళం

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యాలయానికి ప్రముఖ రియల్టర్ సి.ఎస్.పురం మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయిళ్ళ నారాయణరెడ్డి రూ.500116లు అందజేశారు. సరస్వతి విద్యాలయానికి తరగతి గదుల నిర్మాణానికి కొరత ఉందని పాఠశాల యాజమాన్యం ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆదివారం పాఠశాల గదుల కొరత సమస్యను పరిష్కరించేందుకు బోయిళ్ళ నారాయణరెడ్డి భారీ ఆర్థిక సహాయం అందజేయడం పట్ల ఆయనను పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ బైరెడ్డి జయరామిరెడ్డి, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగరాజు యాదవ్, తోట రవికుమార్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక డిప్యూటీ సీఎం డి.కే.శివకుమార్‌ను కలిసిన వైసీపీ నేతలు

**కర్ణాటక డిప్యూటీ ముఖ్య మంత్రి డి.కే. శివ కుమార్‌ని ప్రకాశం జిల్లా, గిద్దలూరు నగర పంచాయతీ కో-ఆప్షన్ సభ్యులు షేక్.మస్తాన్ వలి, వైసీపీ నాయకులు పీరయ్య గౌడ్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం బెంగుళూరు లోని ఆయన క్యాంపు కార్యాలయం, సిఎం నివాసానికి వెళ్ళి కలిశారు. ఈ సందర్బంగా డిప్యుటీ సీఎంని శాలువా, పుష్పగుచ్ఛం, దేవుని ప్రతిమతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారితో కాసేపు మాట్లాడారు.**

**- మేజర్‌న్యూస్, గిద్దలూరు**



## ముగిసిన యోగా ,కరాటే ,స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితిలో గత నెల రోజులుగా జరుగుతున్న ఉచిత యోగా ,స్పోకెన్ ఇంగ్లీషు, కరాటే శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ వివేకానంద బావ ప్రచార పరిషత్ మద్య ఆంధ్ర కన్వీనర్ అమిరపు నటరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. యోగా మాస్టర్ బొమ్మిశెట్టి బాలాజీ ,స్పోకెన్ ఇంగ్లీష్ ఏడుకొండలు, కరాటే మాస్టర్ శ్రావణ్ కుమార్ లను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు ఏ. వెంకటేశ్వర్లు ,ట్రెజరర్ పెనుమెత్స బాపిరాజు, కాటూరి వెంకటేశ్వరరావు,బుర్ల బుల్లియ్య ,తడికమళ్ల విజయ్ కుమార్ ,పి.వి రెడ్డి ,రావి సుభాష్ ,ఆలపాటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



## హెూరా హెూరీగా క్రికెట్ పోటీలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ముండ్లమూరు పంచాయతి పరిధిలోని వేంపాడు గ్రామంలో జనసేన దర్శి నాయకులు గరికపాటి వెంకట్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను గత నాలుగు రోజులు నుండి హారహెూరిగా కొనసాగు తున్నాయి. ఆదివారం ఊళ్ళగాల్లు, కొమ్మవరం జట్లు మధ్య పోటీ రస వత్తారంగా కొనసాగింది. ఆర్మీ మొదట బ్యాటింగ్ చేసిన ఉల్లగల్లు నిర్ణీత 10 ఓవర్లలో 79 పరుగులు చేయగా కొమ్మ వరం ఆర్మీ టీమ్ మరో నాలుగు బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది.



# టిడిపి కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ





కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈనెల 4వ తేదీ ఎన్నికల కౌంటింగ్ కు సంబంధించి కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ నిర్వహించారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఏజెంట్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కౌంటింగ్ జరిగేటప్పుడు ప్రతి ఏజెంట్ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. బూత్ ల వారీగా ఈవిఎం మిషన్ నెంబర్లను, అలాగే పోలైన ఓట్లను తప్పకుండా సరిచూసుకోవాలన్నారు. టెక్నికల్ గా ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే చీఫ్ ఏజెంట్ లేదా లీగల్ టీం కు తెలియజేయాలన్నారు. వైసిపి ఏజెంట్లు కావాలనే రెచ్చగొట్టేలా వ్యవహరించే అవకాశం ఉందని, అలాంటి సందర్భాల్లో సంయమనం పాటించడంతోపాటు అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియ ముగిసేంతవరకు అక్కడే ఉండాలని, ప్రతి ఒక్కరూ కౌంటింగ్ నియమాలు తెలుసుకొని వ్యవహరించాలని నాగేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా లీగల్ కమిటీ సభ్యులు చిడిపోతు హరికృష్ణ, బెజవాడ కృష్ణయ్య, వలేటి శ్రీధర్ నాయుడు ఏజెంట్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ సీనియర్ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి పాల్గొన్నారు.

## పారదర్శకంగా కౌంటింగ్ ప్రక్రియ

### - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈ నెల 4వ తేదీన జరగనున్న కౌంటింగ్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లుకు తావివ్వకుండా ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా, సజావుగా జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎ.ఎస్.దినేష్ కుమార్, రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని స్పందన హల్లో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్, జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్లు అరవింద్ కుమార్ చౌరాసియా, మయూర్ కె.మెహతా, గిద్దలూరు, కనిగిరి, మార్కాపురం, సంతనూతలపాడు అసెంబ్లీ సెగ్మెంట్స్ అబ్జర్వర్స్ ఐటినోలిన్ మావ్లాంగ్, బీరేంద్ర కోర్కోరా, అనిమేష్ డెబ్బర్మ, డా.బాపు





గోపినాద్ పవార్‌లతో కలసి ఎన్నికల ఓట్ల కౌంటింగ్ ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులతో సమావేశమై కౌంటింగ్ రోజున తీసుకోవలసిన ఏర్పాట్లు, చర్యలపై సమీక్షించి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్లు అరవింద్ కుమార్ చౌరాసియా, మయూర్ కె.మెహతా సంయుక్తంగా మాట్లాడుతూ ఈనెల 4న నిర్వహించే కౌంటింగ్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ దినేష్ కుమార్ మాట్లాడుతూ కౌంటింగ్ విధులకు కేటాయించబడిన సిబ్బంది ఈ నెల 4వ తేదీ ఉదయం 5 గంటలకే కౌంటింగ్ కేంద్రానికి చేరుకునేలా ఆర్ఓలు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని కౌంటింగ్ హాలులోకి సెల్ ఫోన్లు అనుమతించవద్దన్నారు. కౌంటింగ్ సిబ్బంది, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు చేయవలసిన విధులకు సంబంధించి ముఖ్యమైన అంశాలపై చెక్ లిస్టలను రూపొందించి వారికి అందించాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి టెన్షన్ వాతావరణం లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా కౌంటింగ్ సాగేలా రిటర్నింగ్ అధికారులు చర్యలు తీసుకోవా లన్నారు. జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ మాట్లాడుతూ, కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని, కౌంటింగ్ కేంద్రాల వద్ద సంబంధిత రిటర్నింగ్ అధికారుల ఆదేశాలు, సూచనల మేరకు బందోబస్తు సిబ్బంది విధులు నిర్వర్తించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల క్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీన, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పోలీసు కవాతు

సంతమాగులూరు, మేజర్ న్యూస్: ఈనెల నాలుగవ తేదీన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ జరగనున్న నేపథ్యంలో మండలంలో సమస్యాత్మక గ్రామాలుగా పేరుపొందిన కుందుర్రు ఏల్చూరు వెల్లలచెరువు కామేపల్లి



సంతమాగులూరు గ్రామాలలో ఏపీ ఎస్పీ స్పెషల్ బెటాలియన్ పోలీసులతో స్థానిక సీఐ నరసింహారావు ఎస్ఐ పి సురేషులు పోలీసు కవాతు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కూడలి లలో గ్రామస్తులతో సీఐ నరసింహారావు ఎస్పై సురేష్ కౌంటింగ్ ప్రక్రియ జరిగే రోజు ఎలాంటి కవిపు చర్యలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేష పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్వామివారికి దేవస్థానం అర్చ కులు యం.సత్యనారాయణ శర్మ, యం.ప్రసాదు శర్మ ఆధ్వర్యంలో పంచా మృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని దేవతా మూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహిం చారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం మహానైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. తదుపరి దేవస్థానంవారి ఆధ్వర్యంలో భక్తులకు భోజన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, అర్చక బృందం, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి



అద్దంకి, మేజర్ న్యూస్: నియోజకవర్గంలోని పలు మండలాలలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదివారం పర్యటించారు. కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామం ఎస్టీ కాలనీకి చెందిన తెదేపా కార్యకర్త చేవూరి తిరుపతిరావు రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలికి శస్త్రచికిత్స చేయించుకోగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



ఆదివారం వారి నివాసానికి వెళ్లి తిరుపతిరావు ను పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబు చేశారు. అదేవిధంగా మేదరమెట్ల గ్రామంలో కూరగాయల సింగయ్య మనవడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలికి శస్త్రచికిత్స చేయించుకోగా వారిని పరామర్శించి ప్రమాదానికి గల



కారణాలను అడిగి తెలుసుకున్నారు.

పంగులూరు మండలం కొండమంజులూరు గ్రామానికి చెందిన చింతల బాపనయ్య చౌదరి,అద్దంకి మండలం తిమ్మాయిపాలెం గ్రామానికి చెందిన



కల్లూరి లక్ష్మణరావు ఇటీవల వేరు వేరు కారణాలతో మృతి చెందగా ఆదివారం జరిగిన నిర్యాణ కార్యక్రమాలకు హాజరై వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బల్లికురవ మండలం కొప్పెరపాడు గ్రామానికి చెందిన పందిరి పిచ్చయ్య (46) రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా ఆ మృతదేహాన్ని శవ పరీక్ష



నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పిచ్చయ్య భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంటా ఆయా మండలాల స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# 108 హనుమాన్ చాలీసా పారాయణము

## – ఆంజనేయస్వామికి వడలతో అలంకరణ

## – గాంధీనగర్ మహిళలచే విష్ణుసహస్రనామ పారాయణము

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలోని అభయాంజనేయ దేవస్థానంలో హమమ జయంతిని పురస్కరించుకొని ఆదివారం అభయాంజనేయస్వామికి శ్రీ అభయాంజనేయస్వామి కమిటీ బృందం ఆధ్వర్యంలో వడల అంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు, బ్రహ్మశ్రీ ఇలపావులూరి శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు భారీగా హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. 108 హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గాంధీనగర్ మహిళలచే వారం రోజులపాటు ప్రతిరోజు 6 గంటల నుండి 7 గంటల వరకు విష్ణు సహస్రనామ పారాణయణము కొనసాగింది. శ్రీ అభయాంజనేయ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు తీర్ధ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ పుత్తూరి ఆంజనేయులు,





ఉపాధ్యక్షులు నారాయణ వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి పులిపాటి సాంబశివరావు, ఉపకార్యదర్శి గుద్దంటి పవన్‌కుమార్, కోశాదికారి పి.వెంకటేశ్వర్లు, ఉపకోశాదికారి ఎం.బాబురావు, సభ్యులు రిటైర్డ్ విద్యుత్తుశాఖ ఉద్యోగి దొంతు వెంకటేశ్వర్లు, జి.వెంకట నగేష్, గుద్దంటి అలివేలు మంగమ్మ, బి.నాగేంద్రం, పరాల కోటయ్య, కడవా శ్రీనివాసరావు, గోనుగుంట సుబ్బారావు, మూలె చంద్రశేఖర్ రెడ్డి, శీలం రాజారావు, పి.గోపాల్, వద్ది వెంకట నరశింహారావు, వద్ది నరహరి, చింతగింజల సుబ్బారావు, ఎం.హరికృష్ణ, గుద్దంటి గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా హనుమాన్ శోభాయాత్ర

త్రిపురాంతకం, మేజర్ న్యూస్: త్రిపురాంతకం లో హనుమాన్ జయంతి కొత్త శోభ వచ్చింది. వీర హనుమాన్ శోభాయాత్ర వైభవంగా సాగింది.తరలివచ్చిన భక్తులతో వీధులు కిక్కిరిశాయి. దారి పొడవునా జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో భక్తులు హోరెత్తించారు. శోభాయాత్రలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జైశ్రీరాం.. జైజై శ్రీరాం.. రామలక్ష్మణ జానకీ.. జై బోలో హనుమాన్‌కీ అంటూ భక్తుల నినాదాలతో రామ,హనుమంతుల నామస్మరణ మార్మోగింది.హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామంలో హనుమాన్ ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు శోభాయాత్ర నిర్వహించారు.శ్రీరామ



జయరామ జయజయ రామ అంటూ రామనామ స్మరణ చేసుకుంటూ డీజే పాటలు మేల తాళాల మధ్య నృత్యాలు చేస్తూ భక్తులు అలరించారు.ముందుగా త్రిపురాంతకం మెయిన్ రోడ్ నందు ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం లో అర్చకులు రవి శాస్త్రి ప్రత్యేక అభిషేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ని దర్శించుకున్నారు.వచ్చిన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. అన్న దానం కార్యక్రమం నిర్వహించారు.ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి మొదలైన శోభాయాత్ర మెయిన్ రోడ్డు లో నీలంపాటి అమ్మవారి గుడి ఇండియన్ పెట్రోల్ బంకు వరకు సాగి తిరిగి గ్రామంలోకి ప్రవేశించి ఉత్తర బజార్ పాత రామాలయం పాత ఆంజనేయ స్వామి దేవాలయం నుండి దగ్గుల వారి బజార్ కోదండరామాలయం వరకు సాగి తిరిగి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం వద్దకు చేరుకుంది.కార్యక్రమంలో హనుమాన్ శోభా యాత్ర కమిటీ శ్రీ కోదండ రామాలయ సేవా సమితి ఆర్యవైశ్య సంఘం సభ్యులు రాష్ట్ర దేవాదాయ శాఖా హెచ్డిపిటి జిల్లా సభ్యులు యామర్తి ధనుంజయ రావు,త్రిపురాంతకేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు దూపాటి విశ్వనారాయణ శాస్త్రి,మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ పబ్బిశెట్టి మల్లికార్జున,గుడిపాటి మధు,గ్రంధిశీల సునీల్ ,మహిళా మూర్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు.

# పారదర్శకంగా ఓట్ల లెక్కింపు : కలెక్టర్ పి.రంజిత్ బాషా





బాపట్ల, మేజర్‌న్యూస్: ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం, అప్రమత్తత ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం స్థానిక ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఆదివారం జరిగింది. జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ పిపిటి ద్వారా అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇచ్చారు. ముఖ్య అతిథిగా జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్ బాషా హాజరయ్యారు. ఓట్ల లెక్కింపు విధి నిర్వహణలో అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. ఓట్ల లెక్కింపుపై ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పనిసరిగా అనుసరించాలన్నారు. సమస్యలు తలెత్తకుండా సమర్థతతో విధులు నిర్వహించాలన్నారు. ఈసీఐ మార్గదర్శకాలపై అవగాహన పొందాలని సూచించారు. నిర్దేశించిన సమయానికి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించారు. విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది వారి వారి పరిధిని గుర్తించుకోవాలని, ఏ సమస్య వచ్చినా తక్షణమే ఆర్వోలను సంప్రదించాలన్నారు. ఈవీఎం కంట్రోల్ యూనిట్, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపులో సమయపాలన పాటించాలన్నారు. పొరపాట్లు చేయవద్దు, మరింత అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. గుర్తింపు కార్డులు, విధులకు నియమిస్తూ జారీచేసిన ఆర్డర్ కాపీ ఉన్నవారినే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కళాశాల వద్ద 100 మీటర్ల పరిధిలోపు వాహనాలకు అనుమతి లేనందున అధికారులు, సిబ్బంది ముందస్తుగా అక్కడకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమర్థంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. విధి నిర్వహణలో అధికారులు మరింత చురుగ్గా పనిచేయాలని ఆదేశించారు. ఈవీఎం కంట్రోల్ యూనిట్లు, పోస్టల్ బ్యాలెట్‌లు లెక్కించే సమయంలో పక్కాగా పరిశీలించాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల విధులలో చాలా అప్రమత్తత అవసరమన్నారు. నాలుగో తేదీన లెక్కింపు ప్రక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు చేపట్టాల్సిన విధివిధానాలపై పిపిటి ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్.ఓ.లు, శిక్షణ నోడల్ అధికారి ఏపీఎంఐపి పిడి బీవీ రమణ, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నాటి గురువులతో పూర్వ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్

## - ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





కురిచేడు, మేజర్‌న్యూస్: పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1998-99 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులు దాదాపు 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఇక్కడ చదవిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి దేశ, విదేశాల్లో అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారు. నాడు తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిధులు హనుమ ప్రసాద్, సుబ్బారెడ్డి, రమణయ్య, చాంద్ బాషా, స్థానిక హైస్కూల్ తెలుగు మాస్టారు కృష్ణ మూర్తి సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. చాంద్ బాషా మాస్టర్ మాట్లాడుతూ 25 సంవత్సరాల తరువాత తమను పిలిచి





ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం, ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగు మాస్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ పట్టుదల, క్రమశిక్షణతో పేద విద్యార్థులకు విద్యాబోధన అందించడం తమ బాధ్యతగా భావించామని తెలిపారు. ఇదే విధంగా గత 30 సంవత్సరాలుగా చదువుకున్న విద్యార్జులందరికీ తమవంతుగా గురువులను గౌరవించి కృతాజ్ఞాభివందనములు తెలియజేసే బాధ్యత ఉందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు బ్రహ్మారెడ్డి, వెంకటరెడ్డి, రవీంద్ర, పవన్ కుమార్, అబ్బాస్, అనిల్ కుమార్, తదితరులు గురువులను దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అప్పటి విద్యా బుద్దులు నేర్పిన గురువులతో 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ నిర్వహించు కోవడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

# 4న 144 సెక్షన్ అమలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికలు 2024 కౌంటింగ్ సందర్భంగా ఈ నెల 4వ తేదీ వేటపాలెం మండలంలోని అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని అదేవిధంగా ఎన్నికల కోడ్ కూడా అములులో ఉంటుంది. ప్రజలు ఎవ్వరు నలుగురు అంతకు మించి గుంపులు గుంపులుగా ఉండడం కానీ, బాణసంచా కాల్చడం కానీ, వీధుల వెంట గెలుపు సంబరాలను చేసుకోవటం, రంగులు చల్లుకోవడం పూర్తిగా నిషేధించడమైనది. 3వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి 5వ తేదీ సాయంత్రం వరకు జనం ఎవరు గుమికూడి ఉండకూడదని, వేటపాలెం, చుట్టుపక్కల గ్రామాల వారు మీ షాపులను స్వచ్ఛందంగా మూసి వేసి, పోలీస్ వారికీ సహకరించవల్సిందిగా వేటపాలెం ఎస్సై జి.సురేష్ షాపు యజమానులకు సూచించారు. అలాగే పెద్దవారు మీ పిల్లలను బయటకు పంపవద్దని, మీకు కావల్సిన నిత్యావసర వస్తువులు ముందుగా తెచ్చి పెట్టుకొని, వేటపాలెం మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అందరు సహకరించావలిసినదిగా కోరుచున్నామని తెలిపారు. పోలీస్ వారి సూచనలను గమనించి పోలీస్ వారికి సహకరించవలసిందిగా ముందస్తు హెచ్చరికలు చేశారు.

# నిబంధనలు అతిక్రమించరాదు: సిఐ

బల్లికురవ, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో గ్రామాల్లో ఎవరైనా నిబంధనలు అతిక్రమించి అల్లర్లు సృష్టించిన గొడవలకి ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సంతమాగులూరు సిఐ నరసింహారావు హెచ్చరించారు.ఆదివారం మండల కేంద్రమైన బల్లికురవలో ప్రజలతో ఆయన మాట్లాడారు.మండలంలో సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో నేటి నుంచి ఐదో తేదీ వరకు దుకాణాలు,హోటళ్ల వద్ద ప్రజలు గుంపులుగా ఉంటే కఠిన చర్యలు



తీసుకుంటామని తెలిపారు.అలాగే ఊరేగింపులు,ర్యాలీలు,డీజేలు పెట్టుకోవడానికి ఎలాంటి అనుమతులు లేవన్నారు.ఈనెల 4న జిల్లా వ్యాప్తంగా కర్ఫ్యూ ఉంటుందన్నారు.ఎవరైనా బాణాసంచా కాలుస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.వ్యాపారస్తులు,దుకాణదారులు,హోటల్ యజమానులు స్వచ్ఛందంగా షాపులు మూసివేయాలని కోరారు.సమస్యాత్మక గ్రామాలు రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘ ఉంచినట్లు ఆయన సూచించారు.గెలుపోటములు సహజమని వాటిని సమానంగా స్వీకరించాలన్నారు.మండల పరిధిలోని అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమల్లో ఉందని విజయోత్సవాలు,ర్యాలీలు బాణాసంచి కాల్చడం ఊరికి ఎప్పుడు నిషేధించడం అయినది అన్నారు.గెలిచిన రాజకీయ పార్టీకి చెందిన నాయకులు అభిమానులు వారి ఆనందాన్ని ఇంట్లోనే సెలబ్రేట్ చేసుకోవాలని సూచించారు.గొడవలకు వెళ్లడం వలన వారి జీవితంతో పాటు వారి కుటుంబాలు కూడా రోడ్లు పడతాయని ఇది ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు.శాంతిభద్రతలకు విగాతకం కలిగించకుండా వివిధ రాజకీయ పార్టీ నాయకులు,ప్రజలు అందరూ సహకరించాలన్నారు.శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రవిశంకర్ రెడ్డి,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఇరుసుకు పూజ

చీరాల, మేజర్ న్యూస్: పెద్ద రథంకు సంబంధించి ప్రధాన భాగమైన ఇరుసుకు వేద పండితులు పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక పేరాల శివాలయం వద్ద ఏర్పాటు చేసిన పెద్ద రథము ఇరుసుకు ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కారంచేటి రాజశేఖర్, అమర్నాథ్ ఆధ్వర్యంలో ప్రధాన దాతల చేత రథ కమిటీ సభ్యులు అన్నదాత



పాండురంగారావు, పలవర్తి రాజేంద్ర ప్రసాద్‌లు మాట్లాడుతూ రథం పనులు 70శాతం పూర్తి అయ్యాయని దాతలు సహకరిస్తే త్వరగా రథ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ముప్పవరపు సుధీర్, ప్రత్యూష, సుధ, సంబ వేణు నరసింహారావు, హిమ బిందు, హరి పురుషోత్తం, అరుణ, బిట్రా కోటేశ్వరరావు, గోలి ప్రసాద్, హరిబాబు, పాండు రంగారావు, డాక్టర్ తాడివలస దేవరాజు, బిట్ర శ్యాంసుందర్, గోలి హరి, ఉడత భాస్కర్‌రావు, గుద్దంటి సుబ్బారావు, అరే రాఘవరెడ్డి, బచ్చు భానుప్రకాష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరం

అద్దంకి, మేజర్ న్యూస్: పట్టణంలోని బంగ్లా రోడ్డు నందు గల అద్దంకి శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం 18వ రోజు జరిగింది. గ్రంథ పాలకుడు సుగుణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 16 మందిపైగా విద్యార్థులు పాల్గొన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ ఫ్యాకల్టీగా సాయి పబ్లిక్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపాల్ వీర్రాజు హాజరై విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించారు. ఈ కార్యక్రమమునకు బల్లికురవ విశ్రాంత లైబ్రేరియన్ అడ్డగడ రమేష్ బాబు హాజరై విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేసి, స్వీట్స్ పంచి పెట్టారు.

# విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించడానికి వీలులేదు: జిల్లా ఎస్పీ

బాపట్ల, మేజర్ న్యూస్: పోలీస్ అధికారులు, సిబ్బంది ఒకరికి ఒకరు సమన్వయంతో వ్యవహరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ, ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులకు తెలిపారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల లోని కౌంటింగ్ కేంద్రాల వద్ద, చెకింగ్ పాయింట్లలో, పార్కింగ్ ప్రదేశాలలో విధులు నిర్వహించనున్న పోలీసు అధికారులతో క్యాంపు కార్యాలయంలో జూన్ 2 న ఆదివారం ఎస్పీ సమావేశం నిర్వహించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా నిర్వహించవలసిన విధులు గురించి దిశ నిర్దేశం చేసినారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ కొరకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని బ్యారికేడింగ్, క్యూ లైన్ లు, క్లాక్ రూమ్ ఏర్పాటు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు పూర్తి అయినాయన్నారు. కౌంటింగ్ రోజున బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల లోపల, పరిసర ప్రాంతాలలో, పార్కింగ్ ప్రదేశాలలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. కౌంటింగ్ సెంటర్ కు 200 మీటర్లు బయట వాహనాలని తనిఖీ చేసి పంపాలని, 100 మీటర్లు బయట అభ్యర్థులని, ఏజెంట్లని, విధులు నిర్వహించడానికి వచ్చే ప్రభుత్వ ఉద్యోగులను క్షుణ్ణంగా తనిఖీ చేసి, వారి గుర్తింపు కార్డులను పరిశీలించి పంపాలని, లోపలికి వచ్చిన వారిని వారికి కేటాయించిన క్యూ లైన్ ల ద్వారానే లోపలికి పంపించాలని, కౌంటింగ్ సెంటర్ లోపలికి ప్రవేశించే ద్వారం దగ్గర మరోసారి క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, కౌంటింగ్ కేంద్రాలలో నిబంధనలకు విరుద్ధంగా కవ్వింపు



చర్యలకు, ఘర్షణలకు ఎవరైనా పాల్పడితే వెంటనే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

వివిధ పార్టీల అభ్యర్థులకు, ఏజెంట్లకు, ఉద్యోగస్తులకు వేరువేరుగా పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరికి సూచించిన ప్రదేశాలలో వారికి సంబంధించిన వాహనాలను వరుస క్రమంలో పార్కింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పార్కింగ్ ప్రదేశంలో ఉండే వాహనాలలో ఆ వాహనాలకు సంబంధించిన డ్రైవర్లు మాత్రమే ఉండాలని ఇతరులను ఎవరిని అక్కడ ఉంచరాదని తెలిపారు. పట్టణంలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది గుంపులుగా ప్రజలు చేరకుండా చూసుకోవాలని, ఎవరైనా రోడ్ల మీదకు వస్తుంటే వెంటనే వారిని పంపించి వేయాలని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు, ఘర్షణలకు తావు లేకుండా ప్రతి ఒక్క పోలీస్ అధికారి మిగతా వారితో సమన్వయంతో పని చేసుకోవాలని తెలిపారు. జూన్ 3 న సాయంత్రం నుండి బాపట్ల జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది



కనుక బాపట్ల పట్టణంలో ఎవరు కూడా దుకాణాలు, హోటల్లు, రెస్టారెంట్ లు, ఇతర వ్యాపార సముదాయాలు తెరవరాదని, లాడ్జి లు, రిసార్ట్, హోటల్ , ఇతర ప్రదేశాలలో ఎవరు బస చేయడానికి అనుమతి లేదన్నారు. కౌంటింగ్ రోజు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వద్దకు అనుమతి లేని వారు రావద్దని, ఒకవేళ ప్రజలు ఎవరైనా వచ్చిన వారిని అక్కడ నుండి పంపించి వేయడం జరుగుతుందని, వారు బాపట్ల పట్టణంలో ఎక్కడ ఉండడానికి కూడా వీలులేదన్నారు. కనుక వివిధ రాజకీయ పార్టీ కార్యకర్తలు, ప్రజలు సదర విషయాన్ని గమనించి బాపట్ల పట్టణంలోకి రావద్దని, ప్రసార మాధ్యమాల ద్వారా ఎప్పటికప్పుడు ఎన్నికల ఫలితాలను వీక్షించవలెనని ఎస్పీ ప్రజలకు సూచించారు. కౌంటింగ్ అనంతరం విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించడానికి వీలులేదని, ఇతరులను రెచ్చగొట్టే విధంగా, కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయరాదని, బాణాసంచా కాల్చరాదని తెలిపారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించి వ్యవహరించిన, ఘర్షణలకు, అల్లర్లకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కౌంటింగ్ కేంద్రాలు, పరిసర ప్రాంతాలలో 450 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే తగిన చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక బలగాలను కూడా సిద్ధంగా ఉంచామన్నారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా 95 పికెట్ లను, 43 మొబైల్ పెట్రోలింగ్ బృందాలు, 32 క్విక్ రియాక్షన్ టీమ్ లు, 6 స్ట్రైకింగ్ పార్టీలు, 3 స్పెషల్ స్ట్రైకింగ్ పార్టీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఎవరైనా ఎక్కడైనా ఘర్షణలకు పాల్పడిన, ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించిన, శాంతి భద్రతల సమస్యలు తలెత్తే విధంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన తీవ్ర చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు, కార్యకర్తలు రాజకీయాలలో గెలుపోటములు సహజమని గ్రహించి సంయమనంతో వ్యవహరించాలని, ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉంటే సదరు సమాచారం సంబంధిత పోలీస్ అధికారులకు అందజేయాలని తెలిపారు. అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వహించనున్న పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి ప్రోత్సాహక బహుమతి

పంగులూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రం పంగులూరులో చిత్తు కాగితాలు సేకరించి జీవనం సాగిస్తున్న కుటుంబాలలో నుండి మొట్టమొదటిసారిగా 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన రామాంజనేయులు అనే విద్యార్థిని అద్దంకి జై భీమ్ భారత్ పార్టీ అభ్యర్థి పులిపాటి హెబెలు అభినం దించారు. విద్య ద్వారానే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయని, ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగడమే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు



మనం ఇచ్చే నివాళి అని అన్నారు. ఆదివారం పంగులూరు లోని పులిపాటి హెబెలు కుటుంబ సభ్యులు జజ్జర కనకయ్య, పోస్ట్ మ్యాన్ గా సేవలందిస్తున్న జజ్జర నాగరాజు లు విద్యార్థి రామాంజనేయులు స్వగృహానికి వెళ్లి అభినందించి,ప్రోత్సాహక బహుమతిగా కొంత నగదు , అంబేద్కర్ గారి చిత్రపటాన్ని బహుకరించారు.

# చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

- ఎస్సై తిరుపతి రావు

పంగులూరు, మేజర్ న్యూస్: ఎన్నికలు కౌంటింగ్ సందర్భంగా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జే పంగులూరు ఎస్సై కేకే తిరుపతిరావు అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడవ తారీకు సాయంత్రం 5:00 గంటల నుండి ఐదవ తారీకు రాత్రి 12 గంటల వరకు జే.పంగులూరు పోలీసు స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు . ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తమ కిరాణా షాపులను , బడ్డీ కొట్టులను, టీ స్టాల్స్ ను అదేవిధంగా హోటల్స్ , రెస్టారెంట్లను స్వచ్ఛందంగా మూసి వేయవలసిందిగా తెలిపారు . ప్రజలు ఎవ్వరు కూడా



గుంపులు గుంపులుగా ఉండడం కాని,బాణసంచా కాల్చడం చేయకూడదన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం వీధుల వెంట గెలుపు సంబరాలను చేసుకోవటం, రంగులు జల్లుకోవడం, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టడం వంటివి పూర్తిగా నిషేధించడమైనది అని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా క్రిమినల్ కేసులు నమోదు చేసి రౌడీ షీట్లు తెరుస్తామని ఎస్సై కేకే తిరుపతిరావు హెచ్చరించారు.

# ఓట్ల లెక్కింపు సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

బాపట్ల, మేజర్‌న్యూస్: ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం, అప్రమత్తత ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం స్థానిక ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఆదివారం జరిగింది. జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ పి పి టి ద్వారా అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇచ్చారు. ముఖ్య అతిథిగా జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్ బాషా హాజరయ్యారు.ఓట్ల లెక్కింపు విధి నిర్వహణలో అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. ఓట్ల లెక్కింపుపై ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పనిసరిగా అనుసరించాలన్నారు. సమస్యలు తలెత్తకుండా సమర్థతతో విధులు నిర్వహించాలన్నారు. ఈసీఐ మార్గదర్శకాలపై అవగాహన పొందాలని సూచించారు. నిర్దేశించిన సమయానికి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించారు. విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది వారి వారి పరిధిని గుర్తించుకోవాలని, ఏ సమస్య వచ్చినా తక్షణమే ఆర్వోలను సంప్రదించాలన్నారు. ఈవీఎం కంట్రోల్ యూనిట్, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపులో సమయపాలన పాటించాలన్నారు. పొరపాట్లు చేయవద్దు, మరింత అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. గుర్తింపు కార్డులు, విధులకు నియమిస్తూ జారీచేసిన ఆర్డర్ కాపీ ఉన్నవారినే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కళాశాల వద్ద 100 మీటర్ల పరిధిలోపు వాహనాలకు అనుమతి లేనందున అధికారులు, సిబ్బంది ముందస్తుగా అక్కడకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమర్థంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. విధి నిర్వహణలో అధికారులు మరింత చురుగ్గా పనిచేయాలని ఆదేశించారు. ఈవీఎం






కంట్రోల్ యూనిట్లు, పోస్టల్ బ్యాలెట్ లు లెక్కించే సమయంలో పక్కాగా పరిశీలించాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల విధులలో చాలా అప్రమత్తత అవసరమన్నారు. నాలుగో తేదీన లెక్కింపు ప్రక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు చేపట్టాల్సిన విధివిధానాలపై పిపిటి ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్.ఓ.లు, శిక్షణ నోడల్ అధికారి ఏపీఎంఐపి పిడి బీవీ రమణ, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఖాయం

- 4న టీడీపీ కూటమి ఘనవిజయం సాధిస్తుంది
- పువ్వాడి వెంకటేశ్వర్లు, ఏలూరి వెంకటేశ్వర్లు





పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని ఎగ్జిట్ పోల్స్ సర్వే తేల్చి చెప్పిందని దీంతో 4న వెలువడే ఎన్నికల ఫలితాలలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, కనిగిరి టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయం అని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపాకు ఘోర పరాభావం తప్పదని ఎగ్జిట్ పోల్స్ అన్ని తెలుగుదేశం పార్టీ ఓటమికే అనుకూలంగా చెప్పాయన్నారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో రాక్షస పాలన సాగిందని ఈ రాక్షస పాలనకు రాష్ట్ర ప్రజలు సమాధి కట్టారని తెలిపారు. 4న ఖచ్చితంగా టిడిపి కూటమి ఘనవిజయం సాధిస్తుందన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో సత్తా చాటిన కోటి ఫ్రెండ్స్



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: విద్యానగర్ వారి ఆధ్వర్యంలో జె వైఎస్, రాజేష్ ఫ్రెండ్స్‌హెూ సహకారంతో సర్దార్ వల్లభాయ్ పటేల్ క్రీడా ప్రాంగణం (ఊరచెరువు)లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ఉత్కంఠంగా ముగిశాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో చీరాల కోటి ఫ్రెండ్స్, విద్యానగర్ సీనియర్స్ జట్ల మధ్య ఉత్కంఠంగా జరిగిన మ్యాచ్లో కోటి ఫ్రెండ్స్ విజేతగా నిలిచి ప్రథమ బహుమతి రూ.40,116లు అందుకుంది. రెండవ బహుమతి విద్యానగర్ సీనియర్స్ ఉప్పుగుండూరు రూ.30,116లు, మూడవ బహుమతి 11 బుల్లెట్స్ ఉప్పుగుండూరు రూ.20,116లు, నాల్గవ బహుమతి రూ.10,116లు బూరేపల్లి యూత్ బూరేపల్లి అందుకొన్నాయి.

# గోల్డ్ మెడల్ సాధించిన మాధవికి సత్కారం

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: మైసూరు దత్త పీఠం గణపతి సచ్చిదానంద స్వామీజీ ఇటీవల నిర్వహించిన ఆల్ ఇండియా భగవద్గీత కంఠస్థ పోటీలలో మండలంలోని కుచ్చెళ్ళపాడు గ్రామానికి చెందిన తాడికొండ మాధవి గోల్డ్ మెడల్ సాధించారు.స్వామిజి చేతులమీదుగా గోల్డ్ మెడల్ తో పాటు ప్రశ్నిచాపత్రాన్ని అందుకుని మంగళ శాసనాలు పొందారు.ఈ సందర్భంగా ఆదివారం జంపని గ్రామంలో నిర్వహి స్తున్న హనుమజ్జయంతి వార్షిక ఉత్సవ కైంశీంకర్యాదులలో వీరాంజనేయ భక్త సమాజం వారు మాధవిని ఘనంగా సత్కరించారు.నాదెండ్ల సురేష్ బాబు-దివ్య దంపతులు మాధవికి నూతన వస్త్రాలు సమర్పించి వెండి శ్రీరామ పరివార చిత్రపటాన్ని అందించారు.ఆల్ ఇండియా అర్చక ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ మాధవి దశాబ్ద కాలం నుండి ఆధ్యాత్మిక ప్రచారకర్తగా వ్యవహరిస్తూ ఎందరినో ధార్మిక మార్గంలోకి నడుపుతోందని పేర్కొన్నారు.పెద్దలతో పాటు చిన్నపిల్లలకు కూడా ఇతిహాసాలపై అవగాహన కల్పిస్తూ వారికి శిక్షణ ఇస్తోందని సమాజాన్ని జాగృతం చేసేందుకు భగవద్గీత శ్లోకాలను తాను కంఠస్థం చేసి పెద్దలు, పిల్లలకు కూడా ప్రత్యేక శిక్షణ ద్వారా కంఠస్థం చేయించడం విశేషం అన్నారు.గణపతి సచ్చిదానంద ద్వారా గోల్డ్ మెడల్ ఆలిండియా స్థాయిలో సాధించడం మరింత అభినందనీయ మన్నారు.కార్యక్రమంలో పెరుమాళ్ళ



వెంకటసుబ్బయ్య,కొలిపాకుల మస్తాన్ రావు,కలవ వెంకట రాధా మధుసూదన రావు,మొువ్వ మల్లికార్జునరావు, తాడికొండ సుధీర్ బాబు,సోమరౌతు బ్రహ్మాం, తిరుమల-తిరుపతి దేవస్థాన ముల దాస సాహిత్య ప్రాజెక్ట్ భజన సంఘాల వారు తదితరులు పాల్గొన్నారు.

## బీచ్ వాలీబాల్‌లో భారతదేశానికి సిల్వర్ మెడల్ సాధించిన పందిళ్ళపల్లి క్రీడాకారుడు




వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం పందలపల్లి గ్రామానికి చెందిన పిచ్చుక నాగరాజు భారతదేశం తరపున చైనాలో జరిగిన పారా ఒలంపిక్స్‌లో పాల్గొని బీచ్ వాలీబాల్ టీం కెప్టెన్‌గా మన దేశానికి వెండి పతకాన్ని సాధించడం మన దేశానికి మన రాష్ట్రానికి కూడా ఎంతో గర్వకారణం అన్నారు. ఈ పోటీలు మే 28 నుంచి జూన్ రెండో తేదీ వరకు జరిగాయి. ఎంతోమంది పెద్దలు ఉదారంగా నాగరాజుకు చేసిన ఆర్థిక సహాయం అందించడం వలన ఇది సాధ్యపడింది. వాళ్లందరికీ పేరుపేరునా నాగరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొత్తగా ఏర్పడే రాష్ట్ర ప్రభుత్వం నాగరాజును సముచితంగా గౌరవించి, సరియైన ఆర్థిక ఆలంబన అందిస్తారని ఆశిస్తున్నామని వేటపాలెం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ బట్ట మోహన్ రావు ఆశా భావం వ్యక్తం చేశారు. నాగరాజుకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బట్ట మోహన్ రావు, రోటరీ క్లబ్ అధ్యక్షులు వేటపాలెం, యారాసు గణపతి రిటైర్డ్ విద్యుత్ శాఖ ఏఈ, పందిళ్ళపల్లి, గ్రామ ప్రజలు నాగరాజుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఉగ్ర ఎమ్మెల్యే కావడం తథ్యం

- ◆అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం
- ◆మీడియా సమావేశంలో గురజాల శ్రీనివాసులు



పామూరు, మేజర్‌న్యూస్: ఈనెల 4న వెలువడే ఎన్నికల ఫలితాలలో టిడిపి కనిగిరి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 15 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందుతున్నారని శ్రీ కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షులు గురజాల శ్రీనివాసులు ప్రజాపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమ ంత్రి కావడం తథ్యం అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యమని ప్రజలు గుర్తించడం, వైసీపీ ప్రభు త్వ అప్రజాస్వామిక విధానాలకు ప్రజలు విసిగించింది కూటమి అభ్యర్థులకు ఓట్లు వేశారన్నారు.